**ENC-6-TA**

# నేటి క్రైస్తవులకు దేవుడిచ్చు ప్రోత్సాహము - కార్యక్రమం 6.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** మీరు పడుతున్న కష్టాలను బట్టి దేవుని ప్రోత్సాహం మీకిప్పుడు అవసరమనుకుంటున్నారా? ఈ లోకపు భారాన్నంతటిని తమ భుజములపై మోస్తున్నట్లు భావిస్తూ కొందరు ప్రస్తుత కాలంలో ఈ లోకంలో జీవిస్తున్నారు. అనేక సమస్యల మధ్య చిక్కుకుని దుఃఖంలో, అయోమయంలో పడినట్లున్నారు. వారికి ఎప్పుడూ చింతయే. కొన్నిసార్లు జీవితం వారిని కృంగదీస్తున్నది. తత్ఫలితంగా, తమ భావాలను నియంత్రించుకోలేక ఎప్పుడో గానీ సంతోషాన్ని అనుభవించలేకున్నారు. మీరిప్పుడు ఇలాంటి పరిస్థితిలోనే ఉన్నారా? మరి కొందరికి అనేక సందేహాలు. దేవుడు నీవు చేసిన పాపాల్ని క్షమించడానికి నీకు కచ్చితంగా ఎలా తెలుస్తుంది? లేదా మీరు ప్రతిక్షణం క్రైస్తవ సంతోషాన్ని సమాధానాన్ని అనుభవిస్తూ, విజయంలో జీవించడమెలాగని ఆలోచిస్తూ ఉన్నారేమో.

నేటి జాన్ ఆంకర్ బర్గ్ షోలో మేము ఈ ప్రశ్నలకు జవాబులనివ్వబోతున్నాం. "మరణాన్ని సమీపిస్తూ భయపడుతున్న ప్రజలకు దేవుడెలా సహాయపడుతున్నాడు? క్రీస్తును విశ్వసించిన వారు చనిపోగానే ఏంజరుగుతుందని దేవుడు వాగ్ధానం చేశాడు?" మా కార్యక్రమాన్ని చూడండి.

+++

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** స్వాగతం. మరణాన్ని సమీపిస్తూ భయపడుతున్న వారిని గురించి నేటి మన కార్యక్రమంలో చర్చించబోతున్నాము. మరణించిన వెంటనే ఏమౌతుంది? నాకైతే ఇది వ్యక్తిగతమైన అంశం, గత పదకొండు నెలలలో నా ప్రియులు ముగ్గురు చనిపోవడం చూశాను. మొదట మా నాన్న తర్వాత నా పిన్ని తర్వాత పదమూడేండ్ల వాడైనా నా తమ్ముడు. ప్రతి రోజు నేను వారి మంచం ప్రక్కన కూర్చుని డాక్టర్లు వారిపై ఆధునిక మందుల్ని వాడటం చూస్తుండేవాడిని. ఐనా వారు మరణించారు. నేను కూడా మీలో కొందరి వలెనె దుఃఖంలోని అనేక స్థాయిలను అనుభవించాను. సమాధి కార్యక్రమాల్లో సమాధి పెట్టెలో వారిని చూస్తూ వారి చల్లని చేతుల్ని తాకుతూ మరణాన్ని దగ్గర్నుండి చూశాను. ఇంత దగ్గరగా మరణాన్ని చూస్తే ఇది భయంకరం, మనకెందుకు భయమే మీరు అర్థం చేసుకోగలరు. రెండు సమాధి కార్యక్రమాలలో ప్రసంగిస్తూ,

మీరప్పుడున్నరనుకుంటున్నాను, మృతుల కుటుంబ సభ్యులు కూడుకుని ఉండగా మృతులిప్పుడు ఏంచేస్తున్నారని ఆలోచిస్తుండేవాడిని. వారిప్పుడు ఎలాంటి అనుభవంలో ఉన్నారు?.

సరే, దేవుడు బైబిల్లో ఐ ప్రశ్నలకు జవాబుల నిచ్చాడు. మొదటిగా మరణం గురించి మనం సంతోషించాల్సిన పనిలేదు. దేవుడు దీన్నే కోరాదనాల్సిన పనిలేదు. మరణం మనకు దేవునికి కూడా శత్రువేనని బైబిలంటున్నది. ఉదాహరణకు అపొస్తలుడైన పౌలు, "తన శత్రువులనందరిని తన పాదముల క్రింద ఉంచువరకు ఆయన రాజ్యపరిపాలన చేయుచుండవలెను. కడపట నశింపజేయబడు శత్రువు మరణము". 1 కొరింథీ 15:25,26.

ఇది నన్నెంతో ఆదరించింది. మనలానే దేవునికీ మరణమంటే నచ్చదు. దాన్ని శత్రువన్నాడు. ఎందుకది దేవునికి శత్రువు? మరణం జీవాన్ని నాశనం చేస్తుంది. ఐతే దేవుడు సమస్త జీవానికి సృష్టికర్త. దేవుని వదిలి మానవుడు పాపాన్ని ఎంచుకోగా అది మరణాన్నితెచ్చింది. 1 కొరింథీ 15:21 "మనుష్యుని ద్వారా (ఆదాము) మరణము వచ్చెను ... ". రోమా 5:12. "ఇట్లుండగా ఒక మనుష్యునిద్వారా పాపమును పాపము ద్వారా మరణమును లోకములో ఏలాగు ప్రవేశించెనో, ఆలాగుననే మనుష్యులందరు పాపము చేసినందున మరణము అందరికిని సంప్రాప్తమాయెను".

మనిషి పాపంచేయగా మరణం మన జీవితాల్లోకి వచ్చి పసిబిడ్డ ఆదుకోవడం ప్రారంభించక ముందే అతణ్ణి తీసుకెళ్లిపోయే శత్రువుగా వారింది. యవ్వనులు జీవితాన్ననుభావించడం ప్రారంభిస్తుండగా వారిని తీసుకెళ్ళిపోతున్నది. కొత్తగా పెండ్లయిన భర్తను ఆనందవైవాహిక జీవితంలోంచి ప్రేమించే భార్యను ఒంటరిని చేసి తీసుకు వెళ్ళిపోతున్నది. తల్లి దండ్రులను తీసుకెళ్లి పోయిచిన్న పిల్లలను అనాధలనుగా చేసే శత్రువు ఇది. ఐతే యేసు క్రీస్తు ద్వారా ఈ విరోధి నెదిరించవచ్చని బైబిలు చెబుతున్నది. చివర్లో క్రీస్తు దీనిని పూర్తిగా తుడిచి వేస్తాడని మనకు హామీ ఇవ్వబడింది.

ప్రకటన 21:4 లో బైబిలు చెబుతున్నది "ఆయన వారి కన్నుల ప్రతి బాష్పబిందువును తుడిచివేయును, మరణము ఇక ఉండదు, దుఃఖమైనను ఏడ్పైనను వేదనయైనను ఇక ఉండదు, మొదటి సంగతులు గతించి పోయెనని".

పదమూడేళ్ల జోయల్ శవపేటికను చూసి అతడు మరణాన్ని గురించి సంతోషించాల్సిన పనిలేదని తడి సోదరుడు జాషువాతో చెప్పాను. మరణం మన విరోధి, క్రీస్తు ఈలోకానికి రావడానికి ఒక కారణం మరణమే. క్రీస్తును విశ్వసించే వారిని మరణం కాటు వేస్తుంది గాని, డి మనలను జయించలేదు. అనగా, అది మనల్ని ఆపివేయదు. మన మనుగడ కొనసాగుతుంది. మరణంతో సమస్తం ఆగదు.

పౌలు 1 కొరింథీ 15:55,56 లో, "ఓ మరణమా, నీ విజయమెక్కడ? ఓ మరణమా, నీ ముల్లెక్కడ? మరణపు ముల్లు పాపము; పాపమునకున్న బలము ధర్మశాస్త్రమే" నాని రాశాడు. దీని భావమేమిటి? మనం పాపం చేశాము గనుక పాపపు ముళ్ళు మనకు గుచ్చుకుంటుందని దీని భావం ఐతే అది క్రైస్తవుడిని పూర్తిగా నాశనం చేయదు.

ఎగురుతూ క్షణంలో కాటువేసే తేనెటీగలంటే మనందరికీ భయమే. మనం వీటి ముల్లును పీకివేస్తే భయంకరంగా కనిపించినా మనల్ని ఏమీ చేయలేవు. క్రీస్తును బట్టి, మరణం తర్వాత విశ్వాసులకు నిత్యజీవాన్నిస్తానని చేసిన వాగ్దానాన్ని బట్టి, మరణం ఇప్పుడు ముల్లు తీసివేయబడింది తేనెటీగలా మారింది. మరణం అందరికి వస్తుంది, ఐతే విశ్వాసిని అది జయించలేదు, నాశనం చేయలేదు. నిజానికి మనం ఆ క్షణంలో అద్భుతమైన నూతన నిత్య జీవంలోకి అడుగుపెడతాం. "ఏలయనగా పాపమువలన వచ్చు జీతము మరణము, అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తుయేసునందు నిత్య జీవము". రోమా 6:23.

మరియు దేవుని ప్రేమనుండి మరణము మనలను ఎడబాయదని అపొస్తలుడైన పౌలు రోమా 8:38 లో చెబుతున్నాడు. "మరణమైనను జీవమైనను దేవదూతలైనను ప్రధానులైనను ఉన్నవియైనను రాబోవున వియైనను అధికారులైనను, ఎత్తయినను లోతైనను సృష్టింపబడిన మరి ఏదైనను, మన ప్రభువైన క్రీస్తు యేసునందలి దేవుని ప్రేమనుండి మనలను ఎడబాప నేరవని రూఢిగా నమ్ముచున్నాను"

మొదటిగా, మరణం మన విరోధియని, ఇప్పటికే కొంత వరకు జయించబడి, దానిముల్లు తొలగించబడిందని ఏదో ఒక రోజున యేసు క్రీస్తు దానిని పూర్తిగా తొలగిస్తాడని వాక్యం చెబుతున్నది.

రెండవది; విశ్వాసులమైన మనకు వచ్చిన మరణాంతక వ్యాధివలన, కొద్ది రోజుల్లో లేక కొద్ది నెలల్లో చనిపోతామని డాక్టర్లు చెబితే? ఆభయాన్నెలాజయించాలి? మరణం మనకు అపరిచితం, దాన్ని మనమింతవరకు అనుభవించలేదు.

చూడండీ, ప్రయాణం చేస్తున్నప్పుడు, రోడ్లో ప్రయాణిస్తున్నప్పుడు, మనకు ముఖ్యం రాడ్ మాప్ అవసరం. మనమీలోకంలోంచి మరో లోకానికి మారుతుండగా, మనం అంతిమ గమ్యాన్ని కచ్చితంగా తెలిపే రాడ్ మాప్ మనందరికీ కావాలి. దేవుని వాక్యం బైబిలే ఆ కచ్చితమైన రోడ్ మాప్.

మరణానికి దగ్గరగా వెళ్లిన వ్యక్తి అనుభవాన్ని మనం ఆధారంగా తీసుకోకూడదు. అనగా గుండెపోటులోంచి తేరుకుని వచ్చిన వ్యక్తి కథను ఆధారంగా తీసుకోకూడదు. అతణ్ణి నమ్మలేము. ఎందుకు? ఎందుకంటే సాతాను తన మాటలతో మనల్ని మోసగిస్తాడని బైబిలు గట్టిగ చెబుతున్నది. సాతాను వెలుగు దూత వేషం ధరించుకొని మోసగిస్తున్నాడని రెండవ కొరింథీ పత్రిక చెబుతున్నది. (2 కొరింథీ 11:14). 12 మిలియనులకు

మించిన అమెరికనులకు మరణాంతక నుభవాలున్నాయి. వీరిలో అనేకులు వెలుగు దూత చెప్పిన మోసపు సమాచారాన్ని నమ్మి అనేక విషయాలలో మోసానికి గురైయ్యారు. మరణం తర్వాతి జీవితాన్ని గురించి సాతాను వీరిని ఎంతగానో మోసగించాడు.

లేదు, మరణపు తెర వెనుక నిజంగా ఏమున్నదో మనకు కచ్చితంగా చెప్పగలిగిన వ్యక్తి నైజంగా మరణించి తిరిగి లేచిన యేసు ఒక్కడే. గుండె పోటులోంచి బ్రతికిన వ్యక్తి కాదు, మరణించి సమాధిలో మూడురోజులున్న తర్వాత మృతులలోంచి లేచిన యేసు మనకు కావాలి. మరణాన్ని జయించిన ఒకే ఒక వ్యక్తి యేసు క్రీస్తు మాత్రమే.  మరణం తర్వాత మనకేమౌతుందో చెప్పే హక్కు ఆయనకేవుంది. యేసు యేమని చెప్పాడు?

యేసుక్రీస్తు లాజరు సమాధి వద్దకు వచ్చినప్పుడు తాడు మరణించి నాలుగురోజులయ్యింది. లాజరు సమాధి ముందు యేసు క్రీస్తు ప్రకటిస్తున్నాడు "పునరుత్థానమును జీవమును నేనే; నాయందు విశ్వాసముంచువాడు చని పోయినను బ్రదుకును; బ్రదికి నాయందు విశ్వాస ముంచు ప్రతివాడును ఎన్నటికిని చనిపోడు". యోహాను 11:25,26. ఎన్నటికి మరణించకుండా జీవాన్నిచ్చే శక్తి తనకున్నదని ప్రకటించిన తర్వాత, ఈ మాటను క్రీస్తు ప్రజల ఎదుట నిరూపించాడు. ఆయన లాజరును మృతులలోనుండి లేపాడు.

మనదరికీ మరణం అనివార్యమే. భవిష్యత్తుకై మనం ఒకరిని నమ్మాలి యేసు క్రీస్తును నమ్మకుండా ఉండటానికి మీకు ఏదైనా కారణమున్నదా? అపొస్తలుడైన పాలు గట్టిగా చెబుతున్నాడు, "దేవుని నమ్మనివాడు ఆయన తన కుమారునిగూర్చి యిచ్చిన సాక్ష్యమును నమ్మలేదు గనుక అతడు దేవుని అబద్ధికునిగా చేసినవాడే. ఆ సాక్ష్యమేమనగాదేవుడు మనకు నిత్య జీవమును దయచేసెను; ఈ జీవము ఆయన కుమారుని యందున్నది. దేవుని కుమారుని అంగీకరించువాడు జీవము గలవాడు దేవుని కుమారుని అంగీకరింపని వాడు జీవములేని వాడే, దేవుని కుమారుని నామమందు విశ్వాసముంచు మీరు నిత్యజీవముగలవారని తెలిసికొనునట్లు నేను ఈ సంగతులను మీకు వ్రాయుచున్నాను". (1 యోహాను 5:10-12). ఊహించడం కాదు. మీకు కచ్చితంగా నిత్యజీవము లభించింది.

నీవు మరణాన్ని సమీపిస్తుండగా భయపడుతున్నట్లైతే, దేవుడు తన వాగ్ధానాల్ని నమ్మమంటున్నాడు. నీవు ఆయన కుమారుడు యేసు క్రీస్తునందు విశ్వాసముంచి నీ పాపాల్ని క్షమించమని ప్రార్థిస్తే రక్షించమని వేడుకుంటే, మరణం నీకు ప్రలోకంలోకి, నిత్యజీవంలోకి మారిపోవడమేనని దేవుడు వాగ్ధానం చేశాడు. "మీ హృదయమును కలవరపడనియ్యకుడి; దేవుని యందు విశ్వాసముంచుచున్నారు నాయందును విశ్వాస ముంచుడి. నా తండ్రి యింట అనేక నివాసములు కలవు లేనియెడల మీతో చెప్పుదును; మీకు స్థలము

సిద్ధపరచ వెళ్లుచున్నాను. నేను వెళ్లి మీకు స్థలము సిద్ధపరచినయెడల, నేనుండు స్థలములో మీరును ఉండులాగున మరల వచ్చి నాయొద్ద నుండుటకు మిమ్మును తీసికొని పోవుదును ". (యోహాను 14:1-3).

అపొస్తలుడైన పౌలు మరణానికి సిద్ధపడుతూ ఈవిధంగా రాశాడు. "భూమిమీద మన గుడారమైన యీ నివాసము శిథిలమైపోయినను (నాగా అతని శరీరం), చేతిపనికాక దేవునిచేత కట్ట బడినదియు నిత్యమైనదియునైన నివాసము (అనగా క్రొత్త శరీరం)పరలోకమందు మనకున్నదని యెరుగుదుము. దీనిలో మూల్గు చున్నాము (అనగా వయసు మల్లె కొద్దీ, రకరకాల నొప్పులు, వ్యాధులు వస్తాయి. వ్యాధులతో బాధలతో మనం మూలుగుతాము) పరలోక నివాసాన్ని దీనిపై ధరించాలని ఆశపడుతున్నాము"(2 కొరింథీ 5:1-3) ధైర్యం కలిగి ఐ దేహాన్ని విడిచి ప్రభువు నొద్ద నివసించేందుకు ఇష్టపడుతున్నామని పౌలు ఆత్మ విశ్వాసంతో చెబుతున్నాడు. (2 కొరింథీ 5:8).

ఈమాటలలో పౌలు భావమేమిటి? అతడేమి చెబుతున్నాడంటే, మరణించినప్పుడు, మన శరీరం భూమిలో ఉంచబడి ఆత్మ దేవుని వద్దకు వెళ్తుంది. ఉదాహరణకు, బైబిలులో మృత శరీరం ఉంచబడి సమాధికీ, చనిపోయినవారి ఆత్మలు చేరుకునే 'SHEOL' కు మధ్యను స్పష్టమైన వ్యత్యాసం చూపబడుతున్నది. హెబ్రూ పదం 'SHEOL' ను 65 సార్లు ఉపయోగిస్తూ పాత నిబంధన గ్రంథం మరణం తర్వాతి జీవితాన్ని గురించి చెప్పింది. మరణించిన ఆత్మలను 'SHEOL' సూచిస్తున్నది. ఈ స్థలాన్ని గురించిన వివరణను గమనిస్తే దీనిలో అందరికీ ఒకేరకం అనుభవం కలగనట్లు కనిపిస్తున్నది. కొందరిది చీకటి నిండిన స్థలంలాగున్నది. మరికొందరికిది వారు దేవునితో కలిసి ఉండే స్థలం.

క్రొత్త నిబంధనలో 'SHEOL' కు బదులుగా 'హేడేస్' అనే పదం వాడబడింది. "SHEOL" లాగానే, 'హేడేస్' కేవలం సమాధికి మాత్రమే వాడబడలేదు గాని మరణించిన ఆత్మలను ఎల్లప్పుడూ సూచిస్తున్నది. యేసు క్రీస్తు మరణ పునరుత్తానాలకు ముందు, మృతులు చేరుకునే 'SHEOL' లో లేక 'హేడేస్' రెండు భాగాలుగా ఉంటుందని ఆయన చెప్పాడు.

లూకా 16 లో ఒక ధనికుని గురించి మరియు దరిద్రుడైన లాజరు గురించి చెప్పాడు. వారిద్దరు మరణించిన తరవాత యేసు వారి పరిస్థితిని గురించి యేమని చెప్పాడో వినండి. ధనవంతుడు కూడా చనిపోయి పాతిపెట్టబడెను. అప్పుడతడు పాతా ళములో బాధపడుచు, కన్నులెత్తి దూరమునుండి అబ్రా హామును అతని రొమ్మున (ఆనుకొనియున్న ) లాజరును చూచి తండ్రిపైన అబ్రాహామా, నాయందు కనికర పడి, తన వ్రేలికొనను--నీళ్లలోముంచి నా నాలుకను చల్లార్చుటకు లాజరును పంపుము; నేను ఈ అగ్నిజ్వాలలో యాతనపడుచున్నానని కేకలువేసెను అందుకు అబ్రాహాము - కుమారుడా, నీవు నీ జీవితకాలమందు నీకిష్టమైనట్టు సుఖము అనుభవించితివి, ఆలాగుననే లాజరు కష్టము అనుభవించెనని జ్ఞాపకము

చేసికొనుము; ఇప్పుడైతే వాడు నెమ్మది పొందు చున్నాడు నీవు యాతనలో ఉన్నావు. అంతేకాక ఇక్కడనుండి మీ యొద్దకు దాట గోరువారు దాటి పోజాలకుండునట్లును, అక్కడి వారు మాయొద్దకు దాటి రాజాలకుండునట్లును, మాకును మీకును మధ్య మహా అగాధముంచబడియున్నదనెను" లూకా 16: 22-26.

ఈ కథను బట్టి, మరణించిన తర్వాత మనం పరలోకంలో ఉన్నామా, నరకంలో ఉన్నామా అనే ప్రశ్నకు జవాబునివ్వగలం. ధనికుడు ఈ లోకంలో తన కనులు మూసి నరకంలో కనులు తెరిచాడు. వెంటనే జరిగింది!. పాతాళంలోని ధనికుడు పూర్తి స్పృహలో ఉన్నాడు. అతడు ఆత్మ శరీరం మాట్లాడుతూ నొప్పిని అనుభవించే స్థితిలో ఉన్నది. తన గత జీవితపు సంగతులు గుర్తించుకున్నాడు.

అంతేకాక, అతడికి నిత్యనరక శిక్ష విధించబడింది. ఇక్కడ నుండి మీ యొద్దకు దాటగోరువారు దాటిపోజాలకుండునట్లును, అక్కడి వారుమా యొద్దకు రాజాలకుండునట్లును, మాకును మీకును మధ్య మహా అగాధమున్నదని అబ్రాహాము చెప్పాడు. (లూకా 16:26). అనగా మరణపు తలుపును దాటినా తర్వాత, మీ అంతిమ గమ్యం ఆ పైన ఇక ఎన్నడూ మారదు. దానిని మీరు మార్చలేరు.

విశ్వాసియైన లాజరు పరిస్థితి ఎలాగున్నది? లాజరు చనిపోయిన తర్వాత దేవదూతలచేత అబ్రాహాము రొమ్మున ఆనుకొనుటకు కొనిపోబడినాడని బైబిలు గ్రంధములో వ్రాయబడి యున్నది. (లూకా 16: 22). అతడక్కడ సంతోషంగా ఉన్నాడు.

క్రీస్తు మరణించి పునరుత్థానుడైన తర్వాత మునుపు నీతిమంతులైన మృతులు వెళ్లే పాతాళంలోకి వారు ఇప్పుడు వెళ్లడంలేదని క్రొత్త నిబంధన బోధించడం ఆసక్తికరంగా ఉన్నది. లేదు. విషవాసలిప్పుడు నేరుగా పరలోకం వెళ్తున్నారు అనగా, పాతాళంలోని రెండు భాగాలిప్పుడు ప్రక్క ప్రక్కన ఉండటం లేదు. అబ్రాహాము రొమ్ము ఇప్పుడు పరలోకంలో ఉంది. ఐతే, అనీతిపరులు వెళ్లే పాతాళం ఇప్పటికీ ఉన్నది. మరణమును మృతుల లోకమును ఒక రోజున నిత్యాగ్ని నరకంలో పడవేయ బడతాయని ప్రకటన 20:14 చెబుతున్నది. దేవుని న్యాయ తీర్పు భయంకరంగా బైబిలులో వర్ణించబడి ఉన్నది. "సముద్రము తనలో ఉన్న మృతులను అప్పగించెను; మరణమును పాతాళలోకమును వాటి వశముననున్న మృతుల నప్పగించెను. వారిలో ప్రతివాడు తన క్రియల చొప్పున తీర్పుపొందెను. మరణమును మృతుల లోకమును అగ్నిగుండములో పడవేయబడెను. ఈ అగ్నిగుండము రెండవ మరణము. మరణమును మృతుల లోకమును అగ్నిగుండములో పడవేయబడెను; ఈ అగ్నిగుండము రెండవ మరణము." (ప్రకటన 20: 12-14).

విరామం.

శుద్ధీకరించే స్థలమున్నదని బైబిలు చెప్పడం లేదు వెయ్యి, లేక పదివేల ఏళ్ళ శిక్షను అనుభవించి, శుద్ధీకరించబడిన తర్వాత ప్రజలు పరలోకానికి వెళతారని బైబిలు గ్రంధంలో ఎక్కడా వ్రాయబడినట్లు కనపడదు. లేదు. మృతుల లోకం అగ్ని గుండంలో వేయ బడిందని వ్రాసి ఉన్నది. ఐతే పాతాళంలో ఉన్నవారి విషయంలో ఒకే ఒక వ్యత్యాసం వారి స్థానమే. శిక్షలో మాత్రం ఎలాంటి వ్యత్యాసము ఉండదు. అవిశ్వాసులుగా మరణించిన వారు నరకంలోని వేదనను బాధలను ఎంతమాత్రం తప్పించుకోలేరు. నాకీ సంగతి ఎలా తెలుసు? అపొస్తలుడైన పౌలు వాక్యంలో స్పష్టంగా చెప్పాడు. "దుర్నీతి పరులను ... శిక్షలో ఉంచ బడినవారిని తీర్పుదినమువరకు కావలిలో ఉంచుటకును, ప్రభువు సమర్థుడు." 2 పేతురు 2:10.

మరణాంమ్ తర్వాత నా శరీరానికి ఏమౌతుంది? మరణం తర్వాత న తమకు ఏమౌతుంది? "క్రియలు లేని విశ్వాసము మృతమని" యాకోబు చెప్పాడు (యాకోబు 2:26) అనగా, శరీరం పాతిపెట్టబడుతుంది. నీవు క్రీస్తును విశ్వసించినట్లైతే, నీ ఆత్మ ప్రభువు వద్దకు వెళుతుంది. ఈ దేహాన్ని విడిచిన వెంటనే ప్రభువు వద్దకు వెళ్ళుట కిష్టపడుచున్నాము". (2 కొరింథీ 5:8).

ఐతే నీవు అవిశ్వాసిగా జీవించినట్లైతే, నీవు యేసును, ఆయన సిలువపై నీ కోసం చేసిన పనిని నమ్మక పోయినట్లయితే, నీ శరీరం పాతిపెట్టబడుతుంది. కేవలం వేదన, భాదలు ఉన్న నిత్యా నరకంలోకి నీ ఆత్మ వెళుతుంది.

క్రీస్తు తిరిగి వచ్చినప్పుడు, ఆయనను విశ్వసించిన వారి ఆత్మలు, వారి పాత శరీరాలతో కలుస్తాయని కూడా బైబిలు చెబుతున్నది. వారి పథ శరీరాలు లేపబడి నూతనీకరించబడతాయి. మొదటి థెస్సలొనీక 4:14, 16-17 చెబుతున్నట్లుగా, "యేసునందు నిద్రించినవారిని దేవుడాయనతో కూడ వెంటబెట్టుకొని వచ్చును (అనగా, యేసును నమ్మిన తర్వాత చనిపోయినవారిని)క్రీస్తునందుండి మృతులైన వారు మొదట లేతురు, ఆ మీదట సజీవులమై నిలిచియుండు మనము వారితోకూడ ఏకముగా ప్రభువును ఎదుర్కొనుటకు ఆకాశమండలమునకు మేఘములమీద కొనిపోబడుదుము". అందుకే యేసు యోహాను 6:41 లో చెప్పాడు. "కుమారుని చూచి ఆయనయందు విశ్వాసముంచు ప్రతివాడును నిత్యజీవము పొందుటయే నా తండ్రి చిత్తము; అంత్యదినమున నేను వానిని లేపుదును" .

నీవు అవిశ్వాసివైనట్లయితే, మరణించిన వెంటనే నీకు కలగబోయే అనుభవాన్ని బట్టి మరణాన్ని చూచి నీవు భయపడాలి. మరణ భయం లేకుండా ఎవరైనా ఉండగలరా? యేసు క్రీస్తును విశ్వసించినప్పుడే అది సాధ్యమౌతుంది. హెబ్రీ 2:15 చెబుతున్నది "జీవితకాలమంతయు మరణభయము చేత దాస్యమునకు లోబడినవారిని విడిపించుటకును, ఆయనకూడ రక్తమాంసములలో పాలివాడాయెను"

మనకు స్వభావ సిద్ధముగా మరణమంటే భయం, మరణం తర్వాత ఏమౌతుందో తెలియదు. దేవుడున్నట్లైతే ఆయన్ను కలుసుకోడం ఇష్టం లేదు గనుక మరణమంటే భయం. ఆయన కోరే మంచితనం మనలో లేదనే భయం. డే మీ భయమైతే బైబిలు మీతో అంగీకరిస్తున్నది. దేవుడు కోరే స్థితికి ఎవ్వరం చేరుకోలేము అందరమూ పాపులమే అందుకే "లోకము తన కుమారుని ద్వారా రక్షణ పొందుటకేగాని లోకమునకు తీర్పు తీర్చుటకు దేవుడాయనను లోకములోనికి పంప లేదు" (యోహాను 3:16,17). దేవుడు మనకొక ఈవినివ్వదలచాడు "దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తుయేసునందు నిత్య జీవము". (రోమా 6:23).

దేవుని వాగ్ధానాలు నాకు జీవితములో ఎంతగానో సహాయపడినాయి మరొక వాగ్ధానాన్ని మీకు చెబుతున్నాను. మన ప్రియులు విశ్వాసులుగా మరణిస్తే వారు మరింత సజీవులుగా ఉన్నారని గుర్తుచేసుకోమ్మని దేవుడు చెబుతున్నాడు. మా తల్ల దండ్రుల్ని, పదమూడేళ్ల కుమారుడైన నా తమ్ముడు గురించి తలపోస్తే వారు బహామా దీవులకు విమానంలో వెళ్లారని అక్కడ సముద్రతీరంలో హాయిగా గడుపుతున్నారని తలిస్తే వారిప్పుడు నా ప్రక్కన లేరని కొంచం దిగులు పడతానేమో గాని వారక్కడ సంతోషంగా ఉన్నారని నేనూ సంతోషిస్తాను. వారక్కడ తమ కాలాన్ని గడుపుతున్నారు. నేనూ అక్కడికి వెళ్లాలని ఆశిస్తున్నాను. చూడండి, మీ ప్రియులు క్రీస్తు విశ్వాసులుగా మరణించినట్లైతే, బహామాస్కు మించిన మంచి స్థలంలో వారున్నారు. వారిప్పుడు పరలోకంలో, అనేక నివాసములున్న త్మ్డి యింటిలో ఇప్పుడున్నారు.

యేసు చెప్పినది "నా గొఱ్ఱెలు నా స్వరము వినును, నేను వాటి నెరుగుదును, అవి నన్ను వెంబడించును. నేను వాటికి నిత్యజీవమునిచ్చుచున్నాను గనుక అవి ఎన్నటికిని నశింపవు, ఎవడును వాటిని నా చేతిలోనుండి అపహ రింపడు." యోహాను 10:27-28.

అపొస్తలుడు పౌలుకు పరలోకాన్ని గురించి చెప్పడానికి మాటలు చాలకుండా పోయాయి. దేవుడు తన్ను ప్రేమించువారికి సిద్ధపరిచినవి కంటికి కనపడలేదు, చెవికి వినబడలేదు. హృదయానికి గోచరించలేదనన్నాడు. (1 కొరింథీ 2:9).
దేవునికి స్తోత్రం. మరణ భయం లేకుండా జీవించగలం. పరలోకమే మన అంతిమ గమ్యమని తెలుసు కున్నాం. మీ ప్రియులు క్రీస్తుతో ఉన్నట్లయితే, వాళ్ళను మళ్లీ కలుసుకుని సంతోషించే నిరీకాశానా మీకు ఉన్నది. ఇప్పుడు మీరు క్రీస్తుతో ఉన్నారు.

క్రీస్తును మీ సొంత రక్షకునిగా అంగీకరించకుంటే మీ ప్రియులు మరణిస్తే వారిని మీరు ఎన్నడూ చూడలేరేమో. మీరు మరణానికి సిద్ధంగా ఉండాలి. అందరం అందరం చనిపోతామని తెలుసు. ఎప్పుడని మాత్రం తెలియదు. నిత్యత్వంలో మనమెలా జీవించాలో నిర్ణయించుకోడానికి తగిన అవకాశాలను దేవుడు అందరికీ ఇస్తాడని

బైబిలు బోధిస్తున్నది. యేసుక్రీస్తును అంగీకరించి ఆయన రక్షణను అందుకోవడమా? లేదా క్రీస్తును విశ్వసించకుండా నిత్యకాలం దేవునికి దూరపరచబడటమా? అనే అంశాన్ని మనమే నిర్ణయించుకోవాలి.

దేవుడు మీ పాపాలను క్షమించి మీ జీవితంలోకి రావాలని కోరుతుంటే, నేను మీకోసం ప్రార్థిస్తాను నాతో కలిసి మీరు కూడా ప్రార్థించాలని నేను కోరుతున్నాను. ప్రార్థిస్తాను ప్రార్థనను ప్రభువు ఆలకిస్తాడు.

యేసు క్రీస్తు ప్రభువా! నేను పాపిని నీవు సిలువ మరణంతో నా పాపాలకు పరిహారం చెల్లించావు. నా జీవితంలోకి వచ్చినన్ను విమోచించమని ప్రార్థిస్తున్నాను. నేను చేసిన పాపల్నిటిని క్షమించండి నిత్యజీవపు వారానివ్వండి. విశ్వాసంతో అందుకుంటున్నాను. వాగ్ధానం ప్రకారం ఆ వరాన్నిచ్చినందుకు మీకు వందనాలు. ఆమెన్.

**మా మరిన్ని టీవీ ప్రోగ్రామల్ని చూసేందుకు ఉచిత John Ankerberg Show App చెసుకొండి**

**"యేసు క్రీస్తును అంగీకరించడానికి ప్రార్థించు" @ JAshow.org ను**

ద జాన్ ఆంకర్ బర్గ్ షో

పోస్ట్ బాక్స 8977

చట్టనూగా, TN 37414 అమెరికా.

మా వెబ్ సైట్: JAshow.org